శని వారం
18-11-2023
సంపుటి - 08,
సంచిక - 391
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh

CEO & Editor : G. PRUDHVIRAJ

RNI NO: TELTEL/2016/73311

www.samasamajam.in

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY

తెలుగు వార్త పత్రిక

❍ Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

## ఈసారి ప్రజా సర్కారు రావడం ఖాయం

### వెనకుండి బీఆర్ఎస్‌ను బీజేపీ నడిపిస్తుంది

- కేసిఆర్ రూ.లక్ష కోట్లను దోచుకున్నారు
- అవినీతి తెలంగాణలో ఎక్కడికెళ్లినా కనిపిస్తోంది
- కాళేశ్వరం ప్రాజెక్టులో పరిస్థితిని తన కళ్లతో చూశా
- కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ
- తెలంగాణలో ఎన్నికల ప్రచారంలో రాహుల్
- ఒకే కుటుంబం కోసం తెలంగాణ ఇవ్వలేదు
- అధికారంలోకి రాగానే కులగణన
- ఆరుగ్యారెంటీలను అమలు చేస్తాం
- మహిళల ఖాతాల్లో 2500 వేస్తాం
- బిఆర్ఎస్, బిజెపిలు ఒక్కటే
- ప్రజల తెలంగాణ దొరలచేతుల్లో బందీ
- వరంగల్ ప్రచారంలో కాంగ్రెస్ నేత రాహుల్



**హైదరాబాద్, నవంబర్ 17 (సమ సమాజం):** ముందుగా తెలంగాణలో బీఆర్ఎస్? సర్కార్‌ను.. ఆ తర్వాత దేశంలో బీజేపీ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించటమే కాంగ్రెస్ లక్ష్యమని ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు. కాంగ్రెస్ కొట్టిన దెబ్బతో తెలంగాణవైపు బీజేపీ చూసే పరిస్థితి లేకున్నా.. వెనకుండి బీఆర్ఎస్?ను నడిపిస్తుందన్నారు. రాష్ట్రంలో ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల పరిధిలో సుడిగాలి పర్యటనలు చేశారు. కేసీఆర్ సర్కార్ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ.. కాంగ్రెస్ హామీలను వెల్లడిస్తూ ప్రచారం సాగించిన రాహుల్... తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల గడువు సమీపిస్తుండటంతో కాంగ్రెస్ ప్రచార జోరు పెంచింది. ఇందులో భాగంగా రాష్ట్రానికి ఆ పార్టీ అగ్ర నాయకత్వం వరుస కట్టగా.. ఒకే రోజు మూడు నియోజకవర్గాల్లో రాహుల్ గాంధీ పర్యటించారు. ప్రత్యేక విమానంలో గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాహుల్.. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో నేరుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుకు చేంరుకున్నారు. పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లుకు మద్దతుగా రోడ్‌షో నిర్వహించిన రాహుల్.. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరించారు. కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నిస్తున్న బీఆర్?ఎస్? విమర్శలను తిప్పికొట్టారు. కేసీఆర్ చదువుకున్న పాఠశాల, కళాశాల కట్టిందే కాంగ్రెస్ అన్నారు. రాష్ట్రంలో దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణ మధ్య పోరాటం జరుగుతోందని రాహుల్? గాంధీ ఆరోపించారు. మీరంతా ప్రజల తెలంగాణ స్వప్నాన్ని చూడాలనుకుంటే.. మీ ముఖ్యమంత్రి మాత్రం ఒక కుటుంబ స్వప్నాన్ని నెరవేర్చారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ అవినీతి తెలంగాణలో ఎక్కడికెళ్లినా కనిపిస్తోందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పరిస్థితిని తన కళ్లతో

2వ పేజీలో...

## తెలంగాణ కోసం పదేళ్లుగా కష్టపడ్డా

### ఎవడో మళ్లీ వస్తే ఆగం అవుతాం..ఆలోచించండి



- కష్టమంతా బూడిదలో పోసిన పన్నీరు అవుతుందిబపరకాల ప్రచారంలో సిఎం కెసిఆర్
- తెలంగాణ కోసం పదేళ్లుగా కష్టపడ్డాబఎవడో మళ్లీ వస్తే ఆగం అవుతాం..ఆలోచించండి
- కష్టమంతా బూడిదలో పోసిన పన్నీరు అవుతుందిబపరకాల ప్రచారంలో సిఎం కెసిఆర్
- కాంగ్రెస్ పాలనలో భూ కబ్జాలు, దందాలు, పైరవీకారులదే హవాబధరణి పోర్టల్‌తో రైతుల జీవితాల్లో వెలుగులు
- కాంగ్రెస్ వస్తే మళ్లీ కష్టాలు కొనితెచ్చుకున్నట్లేబవచ్చే రోజుల్లో మరింత అభివృద్ధి
- కాంగ్రెస్ 55 ఏళ్ల పాలనను ఎవరూ మర్చిపోవద్దు : సిఎం కెసిఆర్బకాంగ్రెస్ పార్టీ దోకాబాజ్ పార్టీ
- తెలంగాణను ఊడగొట్టి ఇక్కడి ప్రజలను 58 ఏండ్లు ఏడిపించిన పార్టీ బ3, 14 ఏండ్లు కొట్లాడితే తెలంగాణ ఇచ్చేందుకు ముందుకు
- 1969లో ఉద్యమం చేస్తే 400 మందిని కాల్చిచంపిన పార్టీ : ముఖ్యమంత్రి కేసీఆర్

**పరకాల, నవంబర్ 17 (సమ సమాజం):** తెలంగాణ రాష్టాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు ఈ పదేండ్లు ఎంతో కష్టపడ్డాం అని, తలసరి ఆదాయంలో రాష్ట్రం నంబర్‌వన్‌గా నిలిచిందని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. మరి ఇప్పుడు ఎవడో వస్తే, వానికి ఓటు వేస్తే.. ఈ పదేండ్లు పడ్డ కష్టం బూడిదలో పోసిన పన్నీరు కావాల్నా..?ఆలోచించండని కేసీఆర్ సూచించారు. పరకాల నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాదలో కేసీఆర్ పాల్గొని చల్లా ధర్మారెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలిచేందుకు పది ఏండ్ల నుంచి మేం కష్టపడ్డాం.. తెలంగాణ రాష్ట్రం వచ్చిననాడు తలసరి ఆదాయంలో మన ర్యాంకు 19, 20 ఉండే. మేం పడ్డ కష్టానికి తలసరి ఆదాయంలో ఇవాళ ఇండియాలో తెలంగాణ నంబర్ వన్‌లో ఉంది. ఒకప్పుడు కరువుతో గొడగొడ ఏడ్సిన తెలంగాణ ఇది. భీవండికి బతుకపోయిన తెలంగాణ ఇది. కానీ అనేక మంచి కార్యక్రమాలు చేపట్టిన తర్వాత ఇవాళ 3 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిస్తుంది. ఇంకా చిన్న చిన్న ప్రాజెక్టులు పూర్తయితే నాలుగు కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించి, దేశానికే అన్నం పెట్టే తెలంగాణ తయారైతది. మరి మేం ఈ పదేండ్లు పడ్డ కష్టం సన్నీరు కావాల్నా..? ఇదే ప్రగతి కొనసాగాలంటే బీఆర్ఎస్సే ఉండాల్నా..? అనేది మీరు చర్చించి, నిర్ణయించాలి. అనేక సంక్షేమ కార్యక్రమాలు, మంచి పనులు బీఆర్ఎస్ చేసింది. ఇవన్నీ మీ కండ్ల ముందున్నాయి అని కేసీఆర్ తెలిపారు. తెలంగాణలో వ్యవసాయాన్ని

2వ పేజీలో...

## డీప్ ఫేక్‌లను సృష్టిస్తున్నారు

### ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను దుర్వినియోగం చేస్తున్నారు

- కృత్రిమ మేధను దుర్వినియోగం చేస్తున్నారు
- డీప్‌ఫేక్ వీడియోలు సృష్టించడం ఆందోళనకరం
- ప్రజలకు మీడియా అవగాహన కల్పించాలి
- 'దివాలీ మిలన్' కార్యక్రమంలో మోదీ



**న్యూఢిల్లీ, నవంబర్ 17 (సమ సమాజం):** 'డీప్ ఫేక్‌లను' సృష్టించి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను దుర్వినియోగం చేస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. కృత్రిమ మేధను దుర్వినియోగం చేసి డీప్‌ఫేక్ వీడియోలు సృష్టించడం పెను ఆందోళనకరమని అభిప్రాయపడ్డారు. ఈ విషయమై ప్రజలకు మీడియా అవగాహన కల్పించాలని కోరారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన

2వ పేజీలో...

## కర్ణాటకలోని కాంగ్రెస్ అన్ని రంగాల్లో విఫలమైంది

- కర్ణాటక ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించింది
- ఇప్పుడుఅక్కడి ప్రజలకు నరకం చూపిస్తోంది
- వెన్నుపోటు కాంగ్రెస్‌ను నమ్ముకుంటే గుండెపోటే
- కర్ణాటక కాంగ్రెస్‌పై హరీశ్‌రావు ఘాటు వ్యాఖ్యలు



**హైదరాబాద్, నవంబర్ 17 (సమ సమాజం):** కర్ణాటకలోని కాంగ్రెస్ అన్ని రంగాల్లో విఫలమైందని మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. 6 నెలల క్రితం కర్ణాటక ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి.. ఇప్పుడు నరకం చూపిస్తోందని విమర్శించారు. ఢిల్లీ నేతల హామీలు నమ్మితే మోసపోవడం ఖాయమని అన్నారు. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంపై మంత్రి హరీశ్ రావు తనదైన శైలిలో ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆరు నెలల క్రితం కర్ణాటక ప్రజలు చేసిన తప్పునకు.. ఇప్పుడు బాధపడుతున్నారని అన్నారు. ఆరు నెలల క్రితం కన్నడ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించిన కాంగ్రెస్ నేతలు.. ఇప్పుడేమో నరకం చూపిస్తున్నారని విమర్శించారు. ఆ రాష్ట్రంలో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ .. ఎన్నికల తర్వాత ఒక్కసారిగా కూడా వెళ్లలేదని వ్యాఖ్యానించారు. ఢిల్లీ నేతల హామీలను నమ్ముకుంటే మోసపోతారని రాష్ట్ర ప్రజలకు సూచించారు. కర్ణాటక ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఉద్యోగాలు ఇస్తామని చెప్పి.. ఇప్పటివరకు ఇవ్వలేదని హరీశ్ రావు అన్నారు. కర్ణాటకలో ఉన్న పథకాలకే కోత పెడుతున్నారని.. అక్కడ రోడ్లు వేయడానికే డబ్బులు లేవని డీకే శివకుమార్ అన్న విషయాన్ని గుర్తు చేశారు.

3వ పేజీలో...

## తెలంగాణలో కాంగ్రెస్ స్వీప్ ఖాయం

### బిఆర్ఎస్ అక్రమాలతో ప్రజల్లో ఆగ్రహం● ఓటుతో బుద్ది చెప్పేందుకు సిద్దం: షబ్బీర్ అలీ



**నిజామాబాద్, నవంబర్ 17 (సమ సమాజం):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ స్వీప్ చేస్తుందని ఆ పార్టీ అభ్యర్థి మాజీమంత్రి షబ్బీర్ అలీ అన్నారు. ఉమ్మడి నిజామాబాద్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. కామారెడ్డిలో కెసిఆర్ పోటీతో ఓటమి ఖాయమని ప్రజలు తేల్చేయబోతున్నారని అన్నారు. గజ్వేల్‌లో ఓటమి భయంతోనే ఇక్కడ పోటీకి దిగారని, మాస్టర్ ప్లాన్ సక్సెస్ కాకపోవడంతో ఇక్కడ నేరుగా తిష్టవేయాలన్న వ్యూహంతో వస్తున్నారని ప్రజలు, రైతులు భయంతో ఉన్నారని షబ్బీర్ అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఖేల్ ఖతం అయ్యిందని, ఆ పార్టీకి 20 సీట్లు కూడా రావన్నారు. శుక్రవారం అర్బన్ నియోజకవర్గంలో ఉదయమే ఆయన

3వ పేజీలో...

## కాంగ్రెస్ మేనిఫెస్టోలో చిత్తశుద్ధి లేదు

### ఎన్నికల్లో ఓట్లు పొందాలనేదే కాంగ్రెస్ ఉద్దేశం

- తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్? పార్టీ ఇవ్వలేదు
- తెలంగాణ ప్రజలే మెడలు వంచి సాధించుకున్నారు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్, నవంబర్ 17 (సమ సమాజం):** తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్? పార్టీ ఇవ్వలేదని.. ప్రజలే మెడలు వంచి సాధించుకున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్?లోని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ అగ్ర నేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం రానున్న సందర్భంలో.. అమిత్ షా పాల్గొననున్న కార్యక్రమాలు, మేనిఫెస్టో విడుదలపై వివరణ ఇచ్చారు. రాష్ట్రానికి బీజేపీ అగ్రనేతలు వరుసగా రానుండడంతో శనివారం నుంచి ఆ పార్టీ ప్రచారం హోరెత్తనుంది. తదుపరి కార్యాచరణపై బీజేపీ మీడియా సెంటర్?లో పార్టీ నాయకులు సమావేశం

2వ పేజీలో...

# తెలంగాణ కోసం పదేళ్లుగా కష్టపడ్డా



(మొదటి పేజి తరువాయి) నిలబెట్టాలని చెప్పి.. అనేక కార్యక్రమాలు అమలు చేశాం. రైతు బాగుంటేనే దేశం బాగుంటది.. గ్రామాలు మంచిగా అయితవని కఠినమైన నిర్ణయాలు తీసుకొని కొన్ని కార్యక్రమాలు అమలు చేసుకున్నాం. గతంలో ప్రాజెక్టు కింద నీళ్లు పారితే పన్నులు వసూళ్లు చేసేవారు. ఇవాళ నీటి తిరువా పన్ను లేదు. బకాయిలు రద్దు చేశాం. 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇస్తున్నాం. రైతుబంధు పథకాన్ని పుట్టించి, పెట్టుబడి అందిస్తున్నాం. అదృష్టం బాగాలేక రైతు చనిపోతే 5 లక్షలు బీమా ఇస్తున్నాం. పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తుంది. ఇవన్నీ మీ కండ్ల ముందు జరుగుతున్నాయి అని కేసీఆర్ తెలిపారు. కేసీఆర్‌కు పని లేదు.. రైతుబంధు ఇచ్చి డబ్బులు వేస్ట్ చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు అంటున్నరు. 10 వేల రైతుబంధును 16 వేలకు తీసుకుపోతాం. ఎప్పుడంటే చల్లా ధర్మారెడ్డి గెలిస్తే. అదే విధంగా 24 గంటల కరెంట్ అవసరం లేదని రేవంత్ అంటుండు. 3 గంటలు చాలు అంటుండు. పొలం ఎలా పారుతది అంటే 10 హెచ్‌పీ మోటార్ పెట్టుకోవాలని అంటుండు. దానికి సొమ్ము ఎవ్వడు ఇవ్వాలా..? నీ అయ్యా ఇవ్వాలా..? 30 లక్షల మోటార్లు ఎవరు మార్చాలా..? నోట్లకెళ్లి ఉట్టిగా మాట్లాడితే అయిపోతదా..? నెత్తా కత్తా.. ఏది పడితే అది మాట్లాడితే ఎట్ల.. ఇది వాళ్ల వైఖరి అని కేసీఆర్ తెలిపారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఉత్తమమైన మనిషి.. ప్రజల ఫీలింగ్ ఉన్న మనిషి అని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రశంసించారు. ధర్మారెడ్డి ఉత్తమమైన మనిషి, ప్రజల ఫీలింగ్ ఉన్న మనిషి. ఆయన ఎవరి తెరుగు పోయేటోడు కాదు. నియోజకవర్గం పనే అడిగే వ్యక్తి. వ్యక్తిగత పనులు అడగలేదు. చలివాగు ప్రాజెక్టు కావొచ్చు, కాలువలు కావొచ్చు. దేవాదుల నీళ్ల విషయం కావొచ్చు. ఎస్సారెస్పీ నీళ్ల విషయం కావొచ్చు. ఇవే నాతో మాట్లాడిండు తప్ప వ్యక్తిగత పనులు అడగలేదు. ఇలాంటి మంచి అభ్యర్థిని గెలిపిస్తే రైతుబంధు 16 వేలు అయితది.. 24 గంటల కరెంట్ ఉంటది.. అన్ని విధాలా పరకాల అభివృద్ధి జరుగుతది. పరాకల అభివృద్ధి విషయంలో ఏం కావాలంటే అది చేసి పెట్టే బాధ్యత నాది. వేరోడు వస్తే మళ్లీ ఆగమాగం అవుతది. పాలిచ్చే బర్రెను అమ్ముకొని దున్నపోతును తెచ్చుకున్నట్లు అవుతది. లేనిది మెడకు తుండ కట్టుకున్నట్టు అవుతది. ఏది సమంజసం..? ఏది న్యాయం..? ఏ వైపు పోతే మంచిదని ఆలోచించాలి. మీ భవిష్యత్ మీ చేతుల్లో ఉంటది కాబట్టి నిర్ణయం చేస్తే మంచిది అని కేసీఆర్ సూచించారు. గతంలో తండాలను పంచాయతీలు చేసిండ్రా..? ఎన్నేండ్లు కొట్లాడినా చేయలేదు. చివరకు బీఆర్ఎస్ తండాలను గ్రామ పంచాయతీలుగా చేసింది. మీరు మంచి వస్త్ర పరిశ్రమ తీసుకొచ్చారు.. కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పార్కు ఇక్కడకు రావడం చాలా సంతోషం. చాలా మంది మా పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని ధర్మారెడ్డి చెబుతుండ్రు. నిజంగా చాలా లాభం జరుగుతది. పరకాలకు ఏదో కోర్టు అడిషనల్‌గా అవసరం ఉంది. మీరు అనుకుంటే అయ్యే పని అంటున్నడు. అదే అయ్యే పని అయితే పరకాలలో పెట్టిస్తా తప్పకుండా. న్యాయవాద మిత్రులకు మనవి చేస్తున్నా. హైకోర్టు చీఫ్ జస్టిస్‌తో మాట్లాడి కోర్టు తెప్పించే ప్రయత్నం చేస్తాను అని కేసీఆర్ హామీ ఇచ్చారు.

# ఈసారి ప్రజా సర్కారు రావడం ఖాయం



(మొదటి పేజి తరువాయి) చూశానని తెలిపారు. రూ.లక్ష కోట్లను దోచుకున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రజల నుంచి ఎంత దోచుకున్నాడో.. ప్రతిపైసా లెక్కతీసి, తెలంగాణలోని పేద ప్రజల ఖాతాల్లో జమ చేస్తామని వెల్లడించారు. అనంతరం వరంగల్ జిల్లా నర్సంపేటకు చేరుకున్న రాహుల్‌గాంధీ.. కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డితో కలిసి రోడ్‌షో నిర్వహించారు. రాహుల్ రోడ్‌షోకు నియోజవర్గంలోని ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను మొదటి మంత్రివర్గ భేటీలోనే తమ ప్రభుత్వం అమలు చేస్తుందని రాహుల్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్ తెచ్చి.. కంప్యూటరీకరణ అంటూ 2 లక్షల మంది రైతులకు చెందిన భూములను లాక్కున్నారని రాహుల్? మండిపడ్డారు. మంత్రివర్గంలో బాగా ఆదాయం వచ్చే శాఖలను ముఖ్యమంత్రి తన కుటుంబసభ్యులకు కేటాయించారని అన్నారు. దళితబంధు పథకంలో బీఆర్?ఎస్? ఎమ్మెల్యేలు రూ.3 లక్షల చొప్పున వసూలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబ పాలన సాగిస్తున్నారని.. కాంగ్రెస్ హయాంలో బడుగు, బలహీనవర్గాల పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. ర్సంపేట పర్యటన అనంతరం వరంగల్ నగరానికి బయలుదేరిన రాహుల్‌గాంధీ.. పశ్చిమ నియోజకవర్గ పరిధిలో పాదయాత్ర చేశారు. వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థులు కొండా సురేఖ, నాయిని రాజేందర్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నేతలు, వేలాదిగా తరలివచ్చిన జనంతో కలిసి ఓరుగల్లు నగరంలో రాహుల్ ముందుకు సాగారు. పోచమ్మ మైదానం నుంచి రుద్రమదేవీ కూడలి వరకు పరిసరాలు జన సందోహంగా మారాయి. రుద్రమదేవి కూడలిలో ప్రజలనుద్దేశించి రాహుల్? ప్రసంగించారు. బీజేపీ, బీఆర్ఎస్?లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్, మోదీ ప్రభుత్వాలను పెకిలించటమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు."కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశాను. మతం పేరుతో బీజేపీ ప్రజల మధ్య విద్వేషాలు పెంచింది. బీఆర్ఎస్?, బీజేపీ మధ్య లోపాయికారీ ఒప్పందం ఉంది. బీఆర్?ఎస్?, బీజేపీ, ఎంఐఎం పార్టీల ముఖం ఒక్కటే. మహిళల బ్యాంకు ఖాతాలో ప్రతి నెలా రూ.2500 వేస్తాం. రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఇస్తాం. విద్యార్థుల చదువు, కోచింగ్ కోసం యువ వికాసం కింద రూ.5 లక్షలు ఇస్తాం. చేయూత పథకం వృద్ధులు, వితంతువులకు ప్రతి నెలా రూ.4 వేలు ఇస్తాం. తెలంగాణ ఇస్తే.. పేదలకు మేలు జరుగుతుందని భావించాం. కానీ అలా జరగలేదు. మేము గెలవగానే కులగణన చేపట్టి.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అన్నారు. బీఆర్?ఎస్?, బీజేపీ రెండూ ఒకటే : దేశానికి ఆర్ఎస్ఎస్, బీజేపీతో ప్రమాదం పొంచి ఉందని రాహుల్ జోస్యం చెప్పారు. ఒక ధర్మానికి, మరో ధర్మానికి మధ్య చిచ్చుపెడతారని.. ఒక జాతికి మరో జాతికి మధ్య పంచాయితీ పెడతారని వివరించారు. ఇది విద్వేషాల రగిల్చే దేశం కాదని.. ప్రేమను పంచే దేశమని తెలిపారు. మా పోరాటం బీజేపీ(%దీజీూ%), బీఆర్?ఎస్?తో జరుగుతోందని.. ఆ రెండు పార్టీలు ఒకే శక్తులని అన్నారు. ఒకరు దిల్లీలో.. మరొకరు తెలంగాణలో పని చేస్తుంటారని విమర్శించారు. గతంలో ఇక్కడి బీజేపీ నేతలు ఛాతిని ఎత్తి తిరుగుతుండేవారని.. 15 రోజుల్లో కాంగ్రెస్ పార్టీ వారి గాలి తీసేసిందని పేర్కొన్నారు. మోదీ వాహనం 4 టైర్లు పంక్చరయ్యాయని అన్నారు. ఇకపై వారు తెలంగాణ వైపు కన్నెత్తి చూడరు కానీ.. వెనక నుంచి కేసీఆర్‌కు మద్దతిస్తారని ధ్వజమెత్తారు. బీఆర్?ఎస్?ను తెలంగాణ నుంచి తరిమికొట్టడమే తమ ప్రథమ లక్ష్యమని తెలిపారు. 2024లో దిల్లీలో మోదీ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించటమే తమ ముందున్న లక్ష్యమని చెప్పారు. కాంగ్రెస్ పంచాయతీరాజ్ విషయంలో ఒక నిర్ణయాన్ని తీసుకున్నామని.. ఓబీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచితే.. తెలంగాణలో 24 వేల మంది కొత్తతరం నాయకులు స్థానిక సంస్థల్లో వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాహుల్ తాజా పర్యటన కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం, అభ్యర్థుల్లో జోష్ నింపింది. శనివారం నుంచి పోలింగ్? వరకు కాంగ్రెస్ జాతీయ నాయకత్వం రాష్ట్రానికి వరుస పర్యటనలు ఉండటంతో ఆ పార్టీ మరింత జోరుగా ప్రచారం సాగించనుంది. ఒకే కుటుంబం కోసం తెలంగాణ ఇవ్వలేదని.. ప్రజల కోరిక మేరకు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఈసారి ప్రజా సర్కారు రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో ఎన్నికల ప్రచారం రాహుల్ పాల్గొని.. ఈ వ్యాఖ్యలు చేశారు. పినపాక, నర్సంపేట బహిరంగ సభల్లో పాల్గొన్నారు. అనంతరం బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలపై తీవ్ర విమర్శలు చేశారు. కేవలం ఒకే కుటుంబం కోసం తెలంగాణ ఇవ్వలేదని.. తెలంగాణ ప్రజల కోరిక మేరకు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలిపారు. మరో 17 రోజుల్లో ప్రజల సర్కార్ వస్తోందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు నడుస్తున్న రోడ్లు కాంగ్రెస్ వేసినవే అనే విషయాన్ని అందరూ గుర్తించుకోవాలన్నారు. కాంగ్రెస్ ఏం చేసిందని కేసీఆర్, కేటీఆర్‌లు అడుగుతున్నారు.. వారిద్దరూ నడుస్తున్న రోడ్లు కాంగ్రెస్ వేసినవే కదా అని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ రాకముందే హైదరాబాద్‌ను కాంగ్రెస్ ఐటీ కేపిటల్ ) చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుతం శాసనసభ ఎన్నికలు దొరలు తెలంగాణ, ప్రజల తెలంగాణకు మధ్య జరుగుతున్న పోరాటంగా రాహుల్ అభివర్ణించారు. గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రతి పనిలోనూ ఆ పార్టీ నేతల అవినీతి కనిపిస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందన్నారు. బీఆర్ఎస్ పాలనకు అంతం పలికే సమయం ఆసన్నమైందని.. ప్రాముఖ్యత ఉన్న మంత్రి పదవులు అన్నీ సీఎం కేసీఆర్ దగ్గరే అంటిపెట్టుకుని ఉంచుకున్నారని విమర్శలు చేశారు. ధరణి పోర్టల్ ద్వారా వేల ఎకరాలు లాక్కున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలు మూడు ఒక్కటేనని తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. తెలంగాణతో తనకు రాజకీయ సంబంధం లేదు.. కుటుంబ సంబంధం ఉంది. కేసీఆర్ కూడా కాంగ్రెస్ అనే బడి నుంచి వచ్చిన విద్యార్థినే. ఇప్పుడు మీరు ఏ రోడ్డుపై నడుస్తున్నారో ఆరోడ్డు కాంగ్రెస్ నిర్మించింది. హైదరాబాద్‌ను ఐటీ కేపిటల్ చేసింది కాంగ్రెస్‌నే. ఇది దొరల తెలంగాణకు.. ప్రజల తెలంగాణకు జరుగుతున్న యుద్ధం. డబ్బులు ఎక్కువ ఉండే మంత్రిత్వ శాఖలు అన్ని సీఎం కేసీఆర్ దగ్గరే ఉన్నాయని అన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వివరిస్తూ.. అలాగే కాంగ్రెస్ మేనిఫెస్టోలోని కొన్ని విషయాలను వివరించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని చెప్పారు. అలాగే రైతులకు ప్రతి ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని.. రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వనున్నట్లు హామీ ఇచ్చారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి ఎక్కడా లేదు

గాల్లో వచ్చిన వాళ్లు గాల్లోనే పోతారు

పాలమూరు వలసలు ఆగలేదు

వ్యవసాయ భూములు పచ్చగా మారలేదు

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్



హైదరాబాద్, నవంబర్ 17 (సమ సమాజం) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రతిపక్ష పార్టీలు అధికార పార్టీపై విరుచుకుపడుతున్నాయి. ఈ నేపథ్యంలో బండి సంజయ్? బీఆర్?ఎస్?ను ఉద్దేశిస్తూ విమర్శలు చేశారు. బీఆర్ఎస్?, కాంగ్రెస్?లో ఎవరు ముఖ్యమంత్రి కావాలో వారిలో వారికే స్పష్టమైన అవగాహన లేదని బండి సంజయ్ అన్నారు. పాలమూరు వలసలు ఆగలేదని, వ్యవసాయ భూములు పచ్చగా మారలేదని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి ఎక్కడా లేదని, గాల్లో వచ్చిన వాళ్లు గాల్లోనే పోతారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. మహబూబ్?నగర్ జిల్లా బొక్కలోనిపల్లి కూడలి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్?లో ఎవరిని గెలిపించినా.. వాళ్లు బీఆర్?ఎస్?లోనే చేరతారన్నారు. బీఆర్?ఎస్?, కాంగ్రెస్?లో ముఖ్యమంత్రి ఎవరు కావాలన్న అంశంపై గొడవ మొదలైందని, ఒకరికిస్తే ఇంకొకరు పార్టీని వదిలి వెళ్లే పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు. పొరపాటున బీఆర్?ఎస్?, కాంగ్రెస్?లు అధికారంలోకి వస్తే మధ్యంతర ఎన్నికలు తథ్యమని జోస్యం చెప్పారు. ఏడాదిలో వంద గదుల ఇల్లు నిర్మించుకున్న కేసీఆర్? పేదలకు మాత్రం ఇళ్లు ఇవ్వలేదని, కుటుంబసభ్యులకు ఉద్యోగాలు ఇచ్చిన కేసీఆర్? నిరుద్యోగులకు మాత్రం మొండి చేయి చూపారన్నారు. పాలమూరులో వలసలు ఆగలేదని.. పచ్చగా మారలేదన్నారు. పక్క రాష్ట్రం నీళ్లు తీసుకెళ్తుంటే కమీషన్లు తీసుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్?హౌస్?లో ఉన్నారని బండి సంజయ్? విమర్శించారు. మహబూబ్?నగర్? లో బీఆర్?ఎస్?ను గెలిపించి శ్రీనివాస్?గౌడ్?ను ఎమ్మెల్యే చేస్తే ఏం చేశారని ప్రశ్నించారు. ఇళ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు సహా సంక్షేమ పథకాలు ఎందుకు రాలేదని శ్రీనివాస్ గౌడ్?ను ప్రశ్నించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్రం నుంచి మోదీ నిధులిస్తే రోడ్లు, పల్లెలు, పట్టణాలు బాగు చేసుకుని, కేసీఆర్? ఫొటో పెడుతున్నారని దుయ్యబట్టారు. మహబూబ్?నగర్?కు మోదీ ఇచ్చిన నిధులెన్నో.. కేసీఆర్ ఇచ్చిన? నిధులెన్నో.. లెక్క చెప్పమని మంత్రిని ప్రజలు నిలదీయాలన్నారు. ఎక్కడ కేసీఆర్? మీటింగ్? పెట్టినా ప్రజల నుంచి వ్యతిరేకత వస్తోందని.. డబ్బులు ఇచ్చినా ముఖ్యమంత్రి సభకు ఎవరూ రావడం లేదని ఎద్దేవా చేశారు. ఎన్నో కేసులు తనపై అధికార పార్టీ పెట్టిందని.. ప్రజల సమస్యలపై పోరాడి ఎన్నోసార్లు జైలుకు వెళ్లానని.. మైనార్టీ మహిళల కోసమే త్రిపుల్? తలాక్? రద్దు చేశారని తెలిపారు. పాలమూరులో కాషాయ జెండా తప్పక ఎగురుతుందని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. బీఆర్?ఎస్? నేతలు డబ్బులనే నమ్ముకున్నారని, ఓటుకు రూ.10వేలు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారని ఆరోపించారు. ఎంత డబ్బిచ్చినా తీసుకుని ఓటు మాత్రం బీజేపీ కి వేయాలని సంజయ్? కోరారు. ఇళ్లు, ఉద్యోగాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు రావాలన్నా, పాలమూరు పచ్చగా మారాలన్నా బీజేపీకి ఓటేయాలని సంజయ్ కోరారు. తెలంగాణలో మోదీ రాజ్యం వస్తోందని ధీమా వ్యక్తం చేశారు. పదేళ్లు అధికారమిచ్చినా ఏం చేయని వాళ్లకు ఓటేస్తే ప్రజల బతుకులు ఎలా బాగుపడుతాయని ప్రశ్నించారు. మార్పు కావాలంటే బీజేపీకి అవకాశం ఇవ్వాలన్నారు.

# కాంగ్రెస్ మేనిఫెస్టోలో చిత్తశుద్ధి లేదు



(మొదటి పేజి తరువాయి) నిర్వహించారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి పాల్గొని.. ఈ క్రమంలోనే కాంగ్రెస్?పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్? పార్టీ ఇవ్వలేదని.. ప్రజలే మెడలు వంచి సాధించుకున్నారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని విస్తృతంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బహిరంగ సభలు నిర్వహిస్తామన్నారు. ప్రచారంలో భాగంగా దేశ ప్రధానిమంత్రి మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, యోగి అదిత్య నాథ్, హిమంత విశ్వ శర్మ సభల్లో పాల్గొంటారని తెలిపారు. ఇంటింటికీ వెళ్లి కేసీఆర్ కుటుంబ, అవినీతి పాలనను ప్రజలకు తెలియజేస్తామని వివరించారు. ఎన్నికల మేనిఫెస్టో క్షేత్ర స్థాయిలోకి వెళ్లేలా కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎన్ని హామీలు ఇచ్చినా.. 75 ఏళ్లలో ఒక్క హామీ అమలు చేయలేదని విమర్శించారు. ఎన్నికల్లో ఓట్లు పొందాలనే తప్ప.. కాంగ్రెస్ మేనిఫెస్టోలో చిత్తశుద్ధి లేదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దోపిడీ చేసి.. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాయన్నారు. తెలంగాణను ఆలస్యంగా ఇవ్వడం వల్లే ఆత్మ బలిదానాలు చేసుకున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం చెబుతున్నారు. తెలంగాణ ఇస్తానని వెనకడుగు వేయడంతోనే.. పన్నెండు వందల మందిని పొట్టన పెట్టుకున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని హామీలు ఇచ్చినా సరే.. దేశంలో డబ్బై అయిదేళ్లు అధికారంలో ఉన్నప్పుడే హామీలు నెరవేర్చిన దాఖలాలు లేవు. మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ నైజం. కాబట్టి ఆ పార్టీ ఇచ్చినటువంటి ఎన్నికల ప్రణాళికపై, గ్యారెంటీలపైన ఎక్కువగా చర్చించాల్సిన అవసరం లేదు. ఎక్కువగా అంచనాలు వేయాల్సిన పని లేదు. ఏదో రకంగా ప్రజలను మభ్యపెట్టి ఓట్లు పొందాలనే దుర్మార్గపు ఆలోచన తప్ప.. ఎన్నికల ప్రణాళికలో ఏ రకమైన చిత్తశుద్ధి లేదని అన్నారు. ధరణి పేరుతో ఈ రాష్ట్రంలో పెద్ద కుంభకోణం జరిగిందని రాజ్యసభ సభ్యుడు, బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. గ్రామంలోని రెవెన్యూ రికార్డులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని.. అనేక భూములను అన్యాక్రాంతం చేసిందని విమర్శించారు. దీనివల్ల చాలా మంది వ్యక్తులు భూములు కోల్పోయారని అన్నారు. బాధితులు ఫిర్యాదులు చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదని.. ఇది కోట్లాది రూపాయల కుంభకోణమేనని బీఆర్ఎస్?పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దీనిపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలన్న ఆయన.. బీజేపీ అధికారంలోకి వచ్చాక పూర్తి స్థాయి దర్యాప్తు జరుపుతామని.. మేనిఫెస్టోలో సైతం దీనిని పొందు పరుస్తామని స్పష్టం చేశారు.

# డీప్ ఫేక్‌లను సృష్టిస్తున్నారు



(మొదటి పేజి తరువాయి) కార్యాలయంలో జరిగిన 'దివాలీ మిలన్?' కార్యక్రమానికి హాజరైన మోదీ.. పాత్రికేయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ మధ్యే ఓ వీడియో చూశా. అందులో నేను గర్బా పాట పాడుతున్నట్లు ఉంది. ఇలాంటివి ఆన్?లైన్?లో ఎన్నో వీడియోలు ఉన్నాయి. డీప్?ఫేక్ ఆందోళనకరమైన సమస్యగా మారింది. మనందరికీ ఇది చాలా సమస్యలు సృష్టిస్తుంది. అందువల్ల ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఎలా పనిచేస్తుందో అర్థం చేసుకోవాలి. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్?ను ఉపయోగించి ప్రమాదకరమైన కంటెంట్?ను వ్యాప్తి చేస్తే కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. భారతదేశాన్ని 'వికసిత్ భారత్' (అభివృద్ధి చెందిన భారతదేశం)గా మార్చాలనే తన సంకల్పాన్ని మోదీ.. ఈ సందర్భంగా ప్రస్తావించారు. వోకల్? ఫర్? లోకల్?కు ప్రజల మద్దతు లభించిందని తెలిపారు. కొవిడ్? సమయంలో భారత్? సాధించిన విజయాలు.. దేశ అభివృద్ధి ఇప్పట్లో ఆగదనే విశ్వాసాన్ని ప్రజల్లో కలిగించాయని చెప్పారు. సోషల్ మీడియా సంస్థలతో సమావేశం మరోవైపు.. డీప్?ఫేక్ సమస్య ను పరిష్కరించాలని సామాజిక మాధ్యమాలకు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ అంశంపై కేంద్రం నిర్వహించనున్న సమావేశానికి హాజరుకావాలని కోరింది. ఈ మేరకు ఫేస్?బుక్, ఇన్?స్టాగ్రామ్, ఎక్స్, యూట్యూబ్?కు సందేశం పంపిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. డీప్?ఫేక్ వంటి కంటెంట్? ఎక్కువగా వ్యాప్తి చెందడానికి సోషల్ మీడియాలు ప్రధాన కారణమని భావిస్తున్న నేపథ్యంలో.. ఆ కంపెనీలతో చర్చించడం మంచిదని పేర్కొన్నాయి. సోషల్ మీడియా సంస్థలు ఈ అంశంపై తమ అభిప్రాయాలు ఇప్పటికే వెల్లడించాయని, ఈ నేపథ్యంలోనే సమావేశం నిర్వహించి చర్చించేందుకు కేంద్రం సిద్ధమైందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు సహా వచ్చే ఏడాది లోక్?సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. డీప్?ఫేక్ సమస్యపై కేంద్రం ఆందోళన చెందుతోందని వివరించాయి. కేంద్ర ఐటీ శాఖ, సంబంధిత మంత్రిత్వ శాఖలు దీనిపై పూర్తిగా అధ్యయనం చేస్తున్నాయని వివరించాయి. ఇటీవల నటి రష్మిక డీప్?ఫేక్ వీడియో సోషల్ మీడియాలో వైరల్? గా మారడం తీవ్ర కలకలం సృష్టించింది. అనేక మంది సెలబ్రిటీలు ఈ వీడియోను తప్పుబడుతూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేశారు. దీంతో డీప్?ఫేక్?పై ఆందోళన మిన్నంటింది. సమస్యను పరిష్కరించాలనే డిమాండ్లు పెరిగిపోయాయి.


# నాగులచవితి పూజలు



విజయవాడ,నవంబర్17(సమ సమాజం):నాగులచవితి సందర్భంగా మోపిదేవి శ్రీ సుబ్రహ్మణెళ్యేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. శుక్రవారం తెల్లవారుజాము మూడు గంటల నుంచే భక్తులు క్యూ లైన్లలో వేచి ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తొలి పూజ చేసి పుట్టలో పాలు పోశారు. నాగుల చవితి సందర్భంగా ఆలయంలో ఆర్జిత సేవలు అన్నింటినీ ఆలయ సిబ్బంది రద్దు చేశారు. కేవలం సర్వ దర్శనానికి మాత్రమే అనుమతిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు మోపిదేవి శ్రీ సుబ్రహ్మణెళ్వేశ్వర స్వామి ఆలయానికి తరలివస్తున్నారు.

# చైనాలో భారీ అగ్ని ప్రమాదం

బీజింగ్, నవంబర్17(సమ సమాజం): చైనాలోని షాంగ్జి ప్రావిన్స్‌లో సంభవించిన అగ్ని ప్రమాదంలో 26 మంది చనిపోగా మరో 38 మంది గాయపడ్డారు. లియులింగ్ నగరంలోని లిషి ప్రాంతంలో గురువా రం ఉదయం 6.50 గంటలకు ఘటన చోటుచేసుకుంది.బొగ్గు గని కంపెనీకి చెందిన అయిదంతస్తుల భవనంలోని రెండో అంతస్తులో మొదలైన మంటలు భవనమంతటికీ వ్యాపించినట్లు అధికారులు తెలిపారు. అగ్ని మాపక సిబ్బంది శ్రమించి మంటలను మధ్యాహ్నం 1.45కి అదుపులోకి తెచ్చారని చెప్పారు. చైనాలోని పారిశ్రామిక ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు సర్వసాధారణంగా మారాయి. భద్ర తా ప్రమాణాలను పట్టించుకోకపోవడం, అధికార యంత్రాంగం నిర్లక్ష్యమే వీటికి కారణమని చెబుతున్నారు.



# కర్ణాటకలోని కాంగ్రెస్ అన్ని రంగాల్లో విఫలమైంది



(మొదటి పేజీ తరువాయి) కాంగ్రెస్ పాలనలో కర్ణాటక దివాలా తీసిందని కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో 350 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని హరీశ్ రావు తెలిపారు. వెన్నుపోటు కాంగ్రెస్‌ను నమ్ముకుంటే.. గుండెపోటు గ్యారెంటీ అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమాన్ని చిన్నది చేసేలా కాంగ్రెస్? నాయకుడు చిదంబరం మాట్లాడారని మండిపడ్డారు. చిదంబరం చెప్పిన సారీ.. అణుబాంబు వేసిన అమెరికా.. జపాన్?కు సారీ చెప్పినట్లుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో కర్ణాటకఅన్ని రంగాల్లో విఫలమైంది. ఆరు నెలల క్రితం చేసిన తప్పునకు కర్ణాటక ప్రజలు బాధపడుతున్నారు. కర్ణాటకలో ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు.. ఇవ్వలేదు. ప్రజలకు కాంగ్రెస్ నరకం చూపిస్తోంది. వెన్నుపోటు కాంగ్రెస్‌ను నమ్ముకుంటే.. గుండెపోటు గ్యారెంటీ అని అన్నారు. నేను రైతును అని గర్వంగా చెప్పుకునే స్థితికి తెలంగాణను కేసీఆర్ తీసుకొచ్చారని హరీశ్?రావు అన్నారు. కర్ణాటకలో రైతుబంధు ఇవ్వడం లేదని.. తెలంగాణలో అమలు అవుతుందని చెప్పారు. నవంబర్? 19న ఇండియా మూడో సారి వరల్డ్?కప్? కొడుతుందని.. అదే విధంగా రాష్ట్రంలో కూడా బీఆర్ఎస్? హ్యాట్రిక్? ఖాయమని జోస్యం చెప్పారు. కర్ణాటకలోని గ్రామాల్లో నీళ్లు రావడం లేదని.. తెలంగాణలో ప్రతి పల్లెలోను నీళ్లు పుష్కలంగా లభిస్తున్నాయని తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వచ్చి రాష్ట్రంలో ప్రచారం చేస్తే హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు.

# బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు తోడు దొంగలు : బీజేపీ ఎంపీ లక్ష్మణ్



హైదరాబాద్,నవంబర్17(సమ సమాజం) : బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు తోడు దొంగలని.. ఎంఐఎం కబంధ హస్తాల్లో ఉన్నాయని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఆరోపించారు. శుక్రవారం మీట్ ది ప్రెస్‌లో ఎంపీ మాట్లాడుతూ.. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఎన్నికల తర్వాత కలుస్తాయన్నారు. బీజేపీ బీసీని సీఎం చేస్తామంటే.. బీసీలను అవమానించే విధంగా రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ బాధ్యత తాను తీసుకుంటానని ప్రధాని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని .. గుజరాత్, ఉత్తరప్రదేశ్‌ల అభివృద్ధి చేసి చూపుతామని హామీ ఇచ్చారు. కులం కాదు గుణం ముఖ్యమని కేటీఆర్ కూడా బీసీలను అవమానించే విధంగా మాట్లాడారన్నారు. బీసీ జనగణనకు బీజేపీ వ్యతిరేకం కాదని.. కానీ కొన్ని సమస్యలు ఉన్నాయని... టెక్నికల్ ఇష్యూలు ఉన్నాయని తెలిపారు. రెడ్డి, చౌదరీలు కర్ణాటకలో బీసీలు... వైశ్యులు, బ్రాహ్మణులు కొన్ని రాష్ట్రాల్లో బీసీలు... వాళ్ళను బీసీలో చేర్చాలా? అని ప్రశ్నించారు. కేంద్రంలో మళ్లీ అధికారంలోకి ఉమ్మడి పౌర చట్టాన్ని తీసుకొచ్చేందుకు వర్క్ అవుట్ చేస్తామని ఎంపీ తెలిపారు.

# తెలంగాణలో కాంగ్రెస్ స్వీప్ ఖాయం



(మొదటి పేజీ తరువాయి) పలువురిని కలసి ఓట్లు అభ్యర్థించారు. కేసీఆర్ బంగారు తెలంగాణ చేస్తానని తన కల్వకుంట్ల ఫ్యామిలీనే బంగారు కుటుంబం చేసుకున్నడు. కాళేశ్వరం రీడిజైన్ పేరుతో రైతులను ఆగం చేసి, రూ.లక్ష కోట్లు దండుకున్నడు. తెలంగాణ వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని ఆశపడితే ఆయన ఇంట్లోనే ఆరుగురికి ఉద్యోగాలు ఇచ్చుకున్నడని విమర్శించారు. ఇంటింటికీ నీళ్లు ఇవ్వకుంటే ఓట్లు అడగనన్న కేసీఆర్.. పాత వాటర్ ట్యాంకులకు రంగులద్ది ఇవే మిషన్ భగీరథ ట్యాంకులు అంటూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. మిషన్ భగీరథ పేరిట రూ.40 వేల కోట్లను కేసీఆర్ దోచుకున్నారన్నారు. చిన్న రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందనుకుంటే కేసీఆర్ అవినీతిమయం చేశారన్నారు. పేదలకు డబుల్ బెడ్రూమ్‌లు ఇవ్వలేదు కానీ.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు, కవిత, సడ్డకుని కుమారుడికి ఒకొక్కరికి 100 ఎకరాల్లో ఫామ్ హౌస్‌లు కట్టించారని ఆరోపించారు. బిఆర్ఎస్ నేతలు అవినీతి, అక్రమాలు, దోపిడీ, దౌర్జన్యాలతో ప్రజలు విసుగు చెందారని అన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అందుకే ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాధన కోసం ఉద్యోగులు, రైతులు, జనం చనిపోవద్దని, పార్లమెంట్‌లో గళం విప్పింది కాంగ్రెస్ నేతలని గుర్తుచేశారు. అందుకే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ స్వీప్ చేస్తుందని షబ్బీర్ అలీ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఖేల్ ఖతం అయ్యిందని, ఆ పార్టీకి 20 సీట్లు కూడా రావన్నారు.

# తెలంగాణ ప్రజల బాగుకోసమే ఆరు గ్యారంటీ పథకాలు

## శుక్రవారం 36 అంశాలతో తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేసిన ఖర్గే



హైదరాబాద్, నవంబర్ 17 (సమ సమాజం): హైదరాబాద్: తెలంగాణ ప్రజల బాగు కోసమే కాంగ్రెస్ మేనిఫెస్టో అని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. శుక్రవారం 36 అంశాలతో తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టోను ఖర్గే విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కేసీఆర్ సర్కార్ అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. కొద్ది రోజులుగా కేసీఆర్‌కు భయం పట్టుకుందని.. ఆయన గొంతులో ఆందోళన కనిపిస్తున్నదని ఆయన తెలిపారు. మోదీ, కేసీఆర్ కలిసి ఎన్ని కుట్రలు పన్నినా కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని.. జనాలు ఇప్పటికే డిసైడ్ అయిపోయారని చెప్పుకొచ్చారు. ఎప్పుడూ ఫార్మ్ హౌస్‌లోనే ఉండే కేసీఆర్ ఇక.. అక్కడే ఉండిపోతారని.. జనాలు బై బై కేసీఆర్.. టాటా కేసీఆర్ అంటారని అన్నారు. విద్యార్థులు, ఉద్యోగుల బలిదానాలు చూసి సోనియా తెలంగాణ ఇచ్చారని తెలిపారు. జనాలు బాగు పడతారని తెలంగాణ ఇస్తే.. జనాలను దోచుకునే వాళ్లు రాజ్యమేలుతున్నారని మండిపడ్డారు. ప్రాజెక్టులు, పథకాలు, ప్రతి దాంట్లోనూ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. కర్ణాటకలో ఐదు గ్యారెంటీలను ఇచ్చినట్టే.. ఇక్కడా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అన్నారు. కర్ణాటకలో చెప్పిన ప్రతి హామీనీ తాము నెరవేరుస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలను బరాబర్ అమలు చేసి తీరుతామని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కేబినెట్ ఏర్పాటైన తొలి రోజే వాటిపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. "మా తొలి లక్ష్యం.. మహాలక్ష్మి పథకం.. ప్రతి నెలా రూ.2500, రూ.500కే గ్యాస్, బస్సుల్లో ఫ్రీ జర్నీ" అని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ఇదే.. నిరుద్యోగ నిర్మూలన ,ఉద్యోగం కల్పించే వరకు రూ.4 వేల నిరుద్యోగ భృతి ,మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ , మొదటి ఏడాదిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ , 18 సంవత్సరాల పైబడి చదువుకునే ప్రతీ యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఎస్సీ రిజర్వేషన్ల పెంపు ,ఏబీసీడీ వర్గీకరణ ,బెల్ట్ షాపులు రద్దు, తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఎంటి స్థలం, గౌరవ భృతి , వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, 3 లక్షల వడ్డీ లేని పంట రుణం, కోతుల నివారణకు ప్రతీ జిల్లాలో స్టెరిలైజ్ కేంద్రం, కాళేశ్వరం అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ, చెరువుల నిర్వాహణ, మరమ్మతుల బాధ్యత నీటి సంఘాలకు అప్పగింత, తొలి క్యాబినెట్‌లో మెగా డీఎస్సీ , రూరల్ యూత్ ఫైనాన్స్ కార్పోరేషన్‌కు రూ.1000 కోట్ల బడ్జెట్, విద్యార్థులకు ఫ్రీ ఇంటర్ నెట్, విద్యా రంగానికి బడ్జెట్‌లో 6 నుంచి 15 శాతం వరకు పెంపు, ఖమ్మం, ఆదిలాబాద్‌లలో నూతన విశ్వవిద్యాలయాలు, వైద్య రంగం బడ్జెట్ రెట్టింపు, ధరణి స్థానంలో భూమాత పోర్టల్, రేషన్ ద్వారా సన్న బియ్యం , రేషన్ డీలర్లకు రూ.5 వేల గౌరవ భృతి, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు, ఆర్టీసీని ప్రభుత్వంలో వీలీన ప్రక్రియ పూర్తి చేస్తాం, ప్రతీ ఆటో డ్రైవర్‌కు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం, కళ్యాణమస్తు కింద లక్ష రూపాయలతో పాటు 10 గ్రాముల బంగారం, మహిళా సంఘాలకు పావులా వడ్డీ రుణాలు, జూనియర్ న్యాయవాదులకు మొదటి 5 సంవత్సరాలు నెలకు రూ.5 వేల గౌరవ భృతి, 100 కోట్లతో జర్నలిస్ట్‌ల సంక్షేమ నిధి, హైదరాబాద్‌తో పాటు ఇతర జిల్లాల్లో జర్నలిస్టుల ఇళ్ళ సమస్యకు పరిష్కారం, ఎన్నారైల సంక్షేమ బోర్డ్, దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్, దేవాలయాలకు దూప దీప నైవేద్యం కింద నెలకు రూ.12 వేలు

# జనసేనతోనే మా పయనం



వచ్చే ఎన్నికల్లో కలిసే పోటీ చేస్తాం

టిడిపితో పొత్తు కేంద్ర కమిటీ చూసుకుంటుంది

వైసిపి అవినీతి,అక్రమాలపైనే మా పోరాటం

ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి విమర్శ

నెల్లూరు, నవంబర్ 17 (సమ సమాజం): ఆంధ్రప్రదేశ్ లో జరగనున్న అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసే వెళ్తాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు. ఏపీలో జనసేనతో పొత్తులో ఉన్నామని స్పష్టం చేశారు. అయితే టీడీపీతో పొత్తు ఇతర అంశాలపై బీజేపీ అగ్రనాయకత్వం ఎన్నికలకు ముందు నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఆరోపించారు. వైసీపీ అవినీతి, అక్రమాలు, అరాచకాలపై పోరాటం చేస్తామని దగ్గుబాటి పురంధేశ్వరి వెల్లడించారు. నెల్లూరు జిల్లాలో దగ్గుబాటి పురంధేశ్వరి శుక్రవారం పర్యటించారు. ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసి కక్ష పూరిత రాజకీయాలతో కాలం గడుపుతోందని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తే ఇతర పార్టీలతో సంబంధాలు అంటగట్టడం...కేసులు పెట్టి వేధించడం దారుణం అని పురందేశ్వరి అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్ని కార్యక్రమాలకు కేంద్రమే నిధులి స్తోందని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం సొంతంగా చేస్తున్న పని ఒక్కటీ కూడా లేదని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నించడం విపక్షాల హక్కు అని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో గతుకుల రోడ్లతో ప్రజలు అవస్థలు పడుతున్నారని... పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వడం లేదని విమర్శించారు. మరోవైపు వైసీపీ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తోందని ధ్వజమెత్తారు. ఏపీలో కుంభకోణాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పురందేశ్వరి వెల్లడించారు.జనసేన పార్టీతో కలిసి వెళ్తామని పురందేశ్వరి చెబుతున్నప్పటికీ.. జనేసన పార్టీ మాత్రం ఇప్పటికే టీడీపీతో పొత్తును ఖరారు చేసుకుంది. నియోజకవర్గ స్థాయి వరకూ సమన్వయం కోసం సమావేశాలు నిర్వహిస్తున్నారు. రెండు పార్టీల నేతలు కలిసి పని చేసేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. అయితే ఎక్కడా బీజేపీని కలుపుకుని పోవాలని అనుకోవడం లేదు. బీజేపీ గురించి పట్టించుకోవడం లేదు. బీజేపీ నేతలు కూడా రెండు వర్గాలుగా విడిపోయారు. తెలంగాణ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయడం లేదు. మొదట జనసేన ఒంటరిగా పోటీ చేయాలని అనుకుంది. కానీ తర్వాత బీజేపీతో పొత్తుల ప్రతిపాదనలు రావడంతో అంగీకరిచింది. మొత్తంగా ఎనిమిది స్థానాల్లో పోటీ చేస్తున్నారు. పోటీ అయితే చేస్తున్నారు కానీ.. ప్రచారాలు చేయడం లేదు. అక్కడ టీడీపీ మద్దతు ఇస్తుందో లేదో తెలియదు. అధికారికంగా ఎలాంటి ప్రకటనలు చేయలేదు. అందుకే ఎన్నికల ఫలితాల తర్వాత ఏపీలోనూ పొత్తుల అంశంపై బీజేపీ వైపు నుంచి కొన్ని చర్యలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలు దగ్గర్లోనే ఉండే అవకాశం ఉండటంతో వేగంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

# కాంగ్రెస్ హామీలు ప్రజలు ఎవరూ నమ్మే స్థితిలో లేరు

## మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్




హైదరాబాద్,నవంబర్ 17 (సమ సమాజం): ఆరు గ్యారెంటల పేరుతో తప్పుడు కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తున్నదని సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఫైర్ అయ్యారు. సనత్ నగర్‌లోని సుభాష్ నగర్, సాయిబాబా నగర్, జై ప్రకాష్ నగర్, కైలాష్ నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కర్ణాటకలో ఇచ్చిన హామీలు అమలు చేయలేక అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులకే గ్యారెంటీ లేదు. అలాంటి రాష్ట్రానికి ఏం చేస్తుందని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. జరిగిన అభివృద్ధి, సంక్షేమంతో ప్రజలు తిరిగి ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారు. ఖచ్చితంగా మూడోసారి తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# బైక్‌ను తప్పించబోయి లోయలో పడ్డ పికప్ వ్యాన్ 9 మంది మృతి..



నైనితాల్,నవంబర్ 17 (సమ సమాజం): ఉత్తరాఖండ్‌లోని నైనితాల్ జిల్లాలో ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి లోయలోకి దూసుకెళ్లింది ఓ పికప్ వ్యాన్. ఈ ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మరణించగా.. మరో ముగ్గురు ఆస్పత్రిలో మృతి చెందారు. శుక్రవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పికప్ వ్యాన్ హల్ద్వానీ ప్రాంతం వైపు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. చీరాఖాన్-రీతా సాహిబ్ మోటార్ రోడ్డులో ప్రయాణిస్తుండగా.. వ్యాన్? డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయాడు. దీంతో వాహనం అదుపు తప్పి 500 మీటర్ల లోతైన లోయలో పడింది. ప్రమాదం జరిగిన క్షణాల్లోనే అందులోని ప్రయాణికుల అరుపులు విన్న చుట్టుపక్కల గ్రామస్థులు ఘటనాస్థలికి చేరుకున్నారు. వెంటనే అధికారులకు సమాచారం అందించారు. అధికారులు వచ్చేలోపు.. గ్రామస్థులే సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను రక్షించి రోడ్డుపైకి తీసుకొచ్చారు. ఇంతలో అధికారులు వచ్చి గాయపడ్డవారిని చికిత్స కోసం స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. మరోవైపు, ప్రమాదంపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి స్పందించారు. మరణించిన వారి పట్ల సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.

# అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవాలి

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్



అమరావతి, నవంబర్ 17 (సమ సమాజం): నాంపల్లి అగ్ని ప్రమాదం ఘటనపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పందించారు. అగ్నిప్రమాద ఘటన దిగ్భ్రాంతికరమని.. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. హైదరాబాద్ నాంపల్లిలో చోటు చేసుకున్న ఘోర అగ్నిప్రమాదంలో తొమ్మిది మంది మృత్యువాతపడ్డారని తెలిసి తీవ్రదిగ్భ్రాంతికి లోనైట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆ కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గాయాల పాలైనవారికి, అస్వస్థతకు గురైన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. భవనాల్లో రసాయనాలు, ఇంధనాలు నిల్వ చేయడం వల్లే ఈ ఘోరం చోటు చేసుకొందని ప్రాథమిక సమాచారం ద్వారా తెలిసిందన్నారు. నివాస ప్రాంతాల్లో ప్రమాదాలకు ఆస్కారం ఇచ్చేవాటిని నిల్వ చేయకుండా అధికారులు కఠినంగా వ్యవహరించాలని పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు.

### అభ్యర్థులను నీడలా ఫాలో అవుతున్న షాడో టీంలు!

హైదరాబాద్, నవంబర్ 17 (సమ సమాజం): ఎలక్షన్ కోడ్ అమలుపై పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. ప్రచారాలు, సభ లు, సమావేశాలప్పుడు ఎలక్షన్ కమిషన్(ఈసీ) నిబంధనలు పాటించనోళ్లపై కేసు లుపెడుతున్నారు. ఇందుకు అభ్యర్థుల వెంట ఇద్దరు కానిస్టేబుల్స్‌తో పాటు షాడో టీమ్స్ ఏర్పాటు చేశారు. ఇంటలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్స్‌తో నిఘా పెట్టారు. నామినేషన్స్ ఉపసంహరణ ముగిసిన తర్వాత ప్రధాన పార్టీల అభ్యర్థులను, వారి అనుచరులను నీడలా అనుసరిస్తున్నారు. ఇందుకోసం గ్రేటర్ హైదరాబాద్ లోని 3 కమిషనరేట్ల పరిధిలో 120 షాడో టీమ్స్ పనిచేస్తున్నాయి. ఒ క్కో టీమ్‌లో ఇద్దరు కానిస్టేబుల్స్.. అభ్యర్థులను నిరంతరం ఫాలో చేస్తూ కార్యకర్తలతో కలిసి ప్రచా రాలు, రోడ్ షోలలో పాల్గొంటున్నారు. ఎప్పటికప్పుడు రిపోర్ట్‌ను స్థానిక డీసీపీలు, రిటర్నింగ్ఆఫీసర్, ఈసీకి ఆన్‌లైన్‌లో పంపిస్తున్నారు. ఉల్లంఘించేవాళ్లపై కేసులు పెడుతున్నారు.ఈ సీక్రెట్ ఆపరేషన్ లో ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రచారంలో కార్యకర్తలతో పాటు పోలీసులు కూడా కలిసిపోతున్నారు. ని యోజకవర్గాల పార్టీ ఆఫీసులలో రాత్రీపగలు మఫ్టీలో తిరుగుతున్నారు. అభ్యర్థుల ప్రోగ్రామ్స్ వివరా లతో పాటు డబ్బుల పంపిణీ, ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఇస్తున్న గిఫ్ట్‌లను గుర్తించి ఈసీకి సమా చారం చేరవేస్తున్నారు. స్థానిక బూత్ లెవల్ కార్యకర్తల వివరాలను సేకరిస్తున్నారు. డబ్బు పంపిణీకి ఎక్కువగా అవకాశాలు ఉన్న ప్రాంతాలను గుర్తించి రిపోర్ట్ సిద్ధం చేస్తున్నారు. ప్రరచార రథాలు, జెం డాలు, రోడ్‌షోలు, ఇంటింటి ప్రచారం ఇలా అభ్యర్థులు పాల్గొనే ప్రతి కార్యక్రమానికి సంబంధించిన పూర్తి సమాచారం పోలీసులు సేకరిస్తున్నారు. వివాదాస్పద కామెంట్లు, గొడవలను రికార్డ్ చేస్తున్నా రు. నేతల రోజువారీ ఖర్చులను తెలుసుకుంటున్నారు. హవాలా క్యాష్ ట్రాన్స్ పోర్ట్ కు సంబంధిం చిన వివరాలపైనా నిఘా వేశారు. ప్రచారాల్లో న్యూసెన్స్ కు పాల్పడేవారిపైనా కేసులు ఫైల్ చేస్తు న్నారు. ఇలా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి

# ప్రాధాన్యత భవన నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

## నిర్ధేశించిన గడువులోపు భవన నిర్మాణాలను పూర్తి

జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు.

విజయవాడ,నవంబర్ 17 (సమ సమాజం): ప్రాధాన్యత భవనాలైన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ ఆర్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్ధేశించిన గడువులోపు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుని ఎప్పటికప్పుడు నివేదికలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో చేపట్టిన ప్రాధాన్యత భవనాల నిర్మాణాల ప్రగతి పై శుక్రవారం నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు సంబంధిత అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన ప్రాధాన్యత భవనాలైన 233 గ్రామ సచివాలయాలలో 138 పూర్తి అయ్యాయని, 141 రైతు భరోసా కేంద్రాలలో 76 పూర్తి చేయడం జరిగిందని, అలాగే 114 వైఎస్ ఆర్ హెల్త్ క్లినిక్ గాను 55 భవనాలను పూర్తి చేసి సంబంధిత అధికారులకు అప్పగించడం జరిగిందన్నారు. మిగిలిన వాటిలో వివిధ దశలలో ఉన్న 95 గ్రామ సచివాలయాలు, 65 రైతు భరోసా కేంద్రాలు, 59వైఎస్ ఆర్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాలను నిర్ధేశించిన గడువులోపు పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. భవనాల నిర్మాణ పనులకు సంబంధించి వారం వారం పనుల లక్ష్యాలను నిర్థేశించుకుని పూర్తి చేసి వారాంతరం నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావచ్చాయని పనులను మరింత వేగవతం చేసి రూఫ్ లెవల్ స్థాయి ఉన్న వాటిని ఫినిషింగ్ స్థాయికి తీసుకువచ్చి పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ద పెట్టాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణ పనులలో ఎదురవుతున్న సమస్యలను స్థానిక ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకునేలా చర్యలు తీసుకోవాలని స్థానికంగా పరిష్కారం కాని సమస్యలను తక్షణమే తన దృష్టికి తీసుకుస్తే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కాన్ఫరెన్స్‌లో పంచాయతీరాజ్ ఎస్ఈ, ఏ వెంకటేశ్వరరావు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు కె. కృష్ణ కిరణ్, బి. సుధ, పి.రమేష్, ఎన్ శివరామకృష్ణ, ఆర్ పూర్ణ చంద్రరావు, జిల్లాకు చెందిన ఆర్‌డివోలు ఎంపిడివోలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటికి చేరిన రాములమ్మ

ఖర్గే సమక్షంలో పార్టీలో చేరిక ● కండువా కప్పి ఆహ్వానించిన కాంగ్రెస్ అధ్యక్షుడు



హైదరాబాద్, నవంబర్ 17 (సమ సమాజం): మాజీ ఎంపీ విజయశాంతి తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. గాంధీభవన్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే సమక్షంలో విజయశాంతి కాంగ్రెస్‌లో చేరారు. రాములమ్మకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ ఎంపీ సీటు హామీతో విజయశాంతి హస్తం పార్టీలో చేరినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవలే బీజేపీకి రాజీనామా చేసిన ఆమె గత కొంత కాలంగా కమలం పార్టీలో ఆమె అంటీముట్టనట్టుగా వ్యవహరించారు. అసంతృప్తి నేతలతో రహస్య సమావేశాలు కూడా ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందుగానే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వివేక్ వెంటకస్వామి కాంగ్రెస్ గూటికి చేరిపోయారు. అదే సమయంలో రాములమ్మ కూడా చెయ్యి పార్టీలోకి వెళ్లిపోతారని ప్రచారం నడిచింది. మొత్తం మీద ఎంపీ సీటు హామీ మేరకు కాంగ్రెస్‌లో చేరినట్లు సమాచారం. గతంలో కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు విజయశాంతి స్టార్ క్యాంపెయినర్‌గా ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణలో ఎన్నికల ప్రచారం పీక్ స్టేజ్‌లో నడుస్తోంది. ప్రధాన పార్టీలతో పాటు ఆయా పార్టీలు క్యాంపెయిన్ ముమ్మరం చేశాయి. ఈ నేపథ్యంలో విజయశాంతికి కాంగ్రెస్ పార్టీ ఏ బాధ్యతలు అప్పగిస్తుందో వేచి చూడాలి. తాజాగా కాంగ్రెస్ మేనిఫెస్టోను కూడా ఖర్గే శుక్రవారం విడుదల చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో రాములమ్మకు మళ్లీ ప్రచార బాధ్యతలు అప్పగిస్తుందో.. లేదంటే ఇంకెలా ఉపయోగించుకుంటుందో వేచి చూడాలి. భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేసిన ఒక్క రోజునే మాజీ ఎంపీ విజయశాంతి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఎన్నికల మేనిఫెస్టో విడుదల కార్యక్రమం కోసం హైదరాబాద్ వచ్చిన మల్లిఖార్జున్ ఖర్గేను ఆయన బస చేసిన హోటల్ లో విజయశాంతి కలిశారు. అక్కడే పార్టీలో చేరిపోయారు. ఆమె రాహుల్ సమక్షంలో పార్టీలో చేరుతారని అనుకున్నారు. కానీ అధికారికంగా పార్టీ అధ్యక్షుడి సమక్షంలో చేరాలి కాబట్టి ఖర్గే తో కండువా కప్పించుకున్నారు. తర్వాత రాహుల్ గాంధీని కలిసే అవకాశం ఉంది. గతంలో కాంగ్రెస్ నుంచి విజయశాంతి బీజేపీలోకి వెళ్లారు. కానీ కొన్ని రాజకీయ కారణాల దృష్ట్యా విజయశాంతి బీజేపీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. ఇటీవల తెలంగాణకు వచ్చిన ప్రధాని మోడీ కార్యక్రమాల్లో కూడా ఆమె పాల్గొనలేదు. బుధవారం ఈమె బీజేపీకి రాజీనామా చేశారు. మొదట బీజేపీ నుంచే తన రాజకీయ జీవితం ప్రారంభించారు. తర్వాత తల్లి తెలంగాణ అనే సొంత పార్టీ పెట్టుకున్నారు. కేసీఆర్ ఆహ్వానించడంతో బీఆర్ఎస్ లో చేరారు. ఆ పార్టీ తరపున మెదక్ నుంచి ఎంపీగా గెలిచారు. తెలంగాణ ఏర్పాటు ప్రకటన కాంగ్రెస్ చేయడంతో 2014లో కాంగ్రెస్ లో చేరారు. ఆమెకు కాంగ్రెస్ తరపున మెదక్ అసెంబ్లీ టిక్కెట్ కేటాయించారు. కానీ అక్కడ గెలవలేదు. అప్పటి నుంచి యాక్టివ్ పాలిటిక్స్ కు దూరం అయ్యారు. మళ్లీ 2019లో బీజేపీలో చేరారు. కానీ ఎన్నికలు దగ్గరకు వచ్చే సరికి మళ్లీ కాంగ్రెస్ గూటికే చేరుకున్నారు. బీజేపీలో ప్రాధాన్యం దక్కకపోవడమే కాకుండా.. ఆ పార్టీ బీఆర్ఎస్ పై పోరాడటం లేదని.. బీఆర్ఎస్‌తో లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారన్న అభిప్రాయంతో ఆమె పార్టీకి దూరంగా ఉంటున్నారు. ఇప్పుడు ఎన్నికల సమయంలో చాలా మంది ఇలా బీజేపీలో చేరిన నేతలు మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. మెదక్ ఎంపీ సీటు ఇవ్వడంతో పాటు పార్టీలోనూ ప్రాధాన్యం కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇవ్వడంతో మళ్లీ ఆ పార్టీలో చేరిపోయినట్లుగా తెలుస్తోంది. కాంగ్రెస్ తరపున ఆమె ప్రచారం నిర్వహించే అవకాశం ఉంది. విజయశాంతి బీజేపీకి రాజీనామా చేయడంపై ఆ పార్టీ నేతలు ఎలాంటి స్పందన వ్యక్తం చేయలేదు. ఆమె బీజేపీలో చేరారనే కానీ.. ఎప్పుడూ యాక్టివ్ గా లేరని.. కీలక సమయాల్లో పార్టీపై అసంతృప్తి వ్యక్తం చేసి.. మరింత నష్టం కలుగచేశారని అంటున్నారు. ఆమె పార్టీ మారిపోతారని తెలిసినా బుజ్జగించేందుకు సీనియర్ నేతలు ఎవరూ ఆసక్తి చూపలేదు. అదే సమయంలో ఆమెకు ఎన్నికల ప్రచార బాధ్యతలు కూడా ఇవ్వలేదు. అంటే బీజేపీ కూడా ఆమె పార్టీ మారిపోతారని ముందుగానే అంచనాకు వచ్చి పట్టించుకోవడం మానేసినట్లుగా చెబుతున్నారు.

# కోరుట్లలో గట్టి పోటీ ఇస్తున్న అర్వింద్

పసుపు బోర్డు కలసి వస్తుందన్న భరోసా

ముత్యంపేట ఫ్యాక్టరీని తెరిపిస్తానంటూ హామీలు



జగిత్యాల,నవంబర్ 17 (సమ సమాజం): జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో గట్టి పోటీతప్పేలా లేదు. మూడు ప్రధాన పార్టీల నుంచి సీనియర్ నేతల వారసులు బరిలో ఉండడంతో పోటీ ఆసక్తి రేపుతోంది. అన్నింటికి మించి ఎంపి ధర్మపురి అర్వింద్ అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగడంతో ఆసక్తి పెరిగింది. ప్రధాని మోడీతో పసుపుబోర్డు ప్రకటించడంతో ఆయనలో ఉత్సాహం రెట్టింపు అయ్యింది. ఇక్కడ పసుపు రైతులు కూడా అధికంగా ఉండడం ఆయనకు కలసి వచ్చే అంశంగా చూడాలి. ధర్మపురి అర్వింద్ ఈసారి ఎమ్మెల్యేగా బీజేపీ నుంచి కోరుట్ల బరిలో నిలిచారు. ఇక్కడ బీజేపీ టికెట్ కోసం సీనియర్ నేత సురభి భూమ్ రావు కొడుకు నవీన్, డాక్టర్ జేఎన్ వెంకట్ పోటీపడ్డారు. కేంద్రం పసుపు బోర్డు ఏర్పాటు ప్రకటన చేయడంతో అర్వింద్ కోరుట్ల నియోజకవర్గాన్ని ఎంచుకొని రంగంలోకి దిగారు. ఎంపీగా గడిచిన నాలుగున్నరేండ్లలో చేసిన అభివృద్ధి, కేంద్రం నుంచి విడుదల చేయించిన నిధులు, పసుపు బోర్డు ఏర్పాటు లాంటి అంశాలపై ఎక్కువగా ప్రచారం చేస్తున్నారు. ముఖ్యంగా పార్లమెంట్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కేంద్రాన్ని ఒప్పించి, రాష్ట్రానికి పసుపుబోర్డు తెచ్చానని చెప్పుకుంటున్నారు. ఈ పసుపు బోర్డే తనను గెలిపిస్తుందనే ఆశతో అర్వింద్ ఉన్నారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానని హామీ ఇస్తున్నారు. కొత్తగా ఫ్యాక్టరీల ఏర్పాటు చేయించి, స్థానిక యువతకు ఉద్యోగాలు వచ్చేలా చేస్తానంటున్నారు. బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు కొడుకు డాక్టర్ సంజయ్‌కుమార్, కాంగ్రెస్ నుంచి దివంగత నేత జువ్వాడి రత్నాకర్ రావు కొడుకు నర్సింగరావు పోటీ చేస్తున్నారు. పదేండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారం చేస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను ఓట్లుగా మలచుకునేందుకు బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు ప్రయత్నిస్తున్నారు. ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానన్న హామీని కేసీఆర్ నిలబెట్టుకోలేకపోవడాన్ని ఈ ఇద్దరూ ఎత్తిచూపుతున్నారు. ఇటీవల పసుపు బోర్డు ఏర్పాటుపై కేంద్రం ప్రకటన చేయడంతో దానిని బీజేపీ అభ్యర్థి అర్వింద్ ప్రచారాస్త్రంగా మలుచుకున్నారు. జువ్వాడి రత్నాకర్ తనయుడు జువ్వాడి నర్సింగరావు గత ఎన్నికల్లో కోరుట్ల నుంచి పోటీ చేసి ఓడిపోయారు. మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు బరిలో నిలిచారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ఇంటింటికి వెళ్లి వివరిస్తున్నారు. తన తండ్రి రత్నాకర్ రావు మంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని గుర్తుచేస్తున్నారు. కాంగ్రెస్ హయాంలో కట్టించిన ఇందిరమ్మ ఇండ్లు, తీసుకొచ్చిన వెటర్నరీ కాలేజీ, డిగ్రీ కాలేజీ గురించి పదేపదే ప్రస్తావిస్తున్నారు. ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ రీ ఓపెనింగ్ కోసం రైతుల పక్షాన చేసిన పోరాటం నర్సింగరావుకు కలిసి వస్తుందని కాంగ్రెస్ శ్రేణులు భావిస్తున్నాయి. కోరుట్లలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పర్యటనతో పాటు, పాదయాత్రలో ముత్యంపేట చెరుకు ఫ్యాక్టరీని రీఓపెన్ చేయిస్తామని రేవంత్‌రెడ్డి ప్రకటన ఓట్లు తెచ్చి పెడుతాయని చెబున్నారు. కానీ మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క, ఆమె కొడుకు కరంచంద్‌తో పాటు, సీనియర్ నేతలు కల్వకుంట్ల సుజిత్ రావు, కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి కోరుట్ల కాంగ్రెస్‌టికెట్?ఆశించి భంగపడ్డారు. వీరంతా నర్సింగరావుకు ఏమేరకు సహకరిస్తారనేదానిపై కాంగ్రెస్ విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి. దీంతో అసంతృప్త నేతలందరినీ పిలిపించుకున్న పార్టీ పెద్దలు, నర్సింగరావు గెలుపు కోసం పనిచేయాలని, అధికారంలోకి వచ్చాక సముచిత స్థానం కల్పిస్తామని బుజ్జగిస్తున్నట్లు తెలుస్తున్నది. ప్రస్తుత ఎమ్మెల్యే, తండ్రి విద్యాసాగర్ రావుతో కలిసి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ కొంత కాలంగా కోరుట్ల బీఆర్ఎస్‌లో యాక్టివ్‌గా పనిచేస్తున్నారు. ఫ్రీ హెల్త్ క్యాంపులు పెట్టడంతోపాటు ఉద్యోగ మేళాలు పెట్టి గుర్తింపు పొందారు. స్థానికంగా తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తూ డిస్కౌంట్ల డాక్టర్‌గా పేరు ఉంది. వీటితోపాటు ఎమ్మెల్యేగా తండ్రి చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు తనని గెలిపిస్తాయని సంజయ్ భావిస్తున్నారు. షుగర్ ఫ్యాక్టరీ రీఓపెన్ చేయించకపోవడం బీఆర్ఎస్‌కు మైనస్‌గా కనిపిస్తోంది. రైతులతో పాటు, మైనార్టీల ఓట్లు ఎక్కువగా చీలిపోయే అవకాశం ఉందనే చర్చ జరుగుతున్నది.

# రాష్ట్రంలో భూ తగాదాలకు పరిష్కారం

భూ రికార్డులను ఆధునీకరిస్తున్నాం

భూహక్కులను అందచేసిన సిఎం జగన్

చంద్రబాబు హయాంలో పట్టించుకోలేదని విమర్శలు



నూజివీడు,నవంబర్ 17 (సమ సమాజం): దశాబ్దాలుగా భూములపై అనుభవదారులుగా ఉన్న రైతులకు హక్కులు కల్పిస్తున్నామని నూజివీడులో ఏపీ సీఎం జగన్ పేర్కొన్నారు. 27లక్షల 42 వేల ఎకరాలకు సంబంధించి16 లక్షల 21వేల మందికి హక్కులు కల్పించబోతున్నామని సీఎం జగన్ పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు హయాంలో అసైన్డ్ భూములను అత్తగారి సొత్తులా భావించి స్వాధీనం చేసుకునేవారన్నారు. చుక్కల భూములను 22ఏ నిషేధిత జాబితాలో చంద్రబాబు చేర్చారని జగన్ పేర్కొన్నారు. పెత్తందార్లకు పేదలను పిలవడం నచ్చదన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలిసారిగా భూ సర్వే చేస్తున్నామన్నారు. రెండు విడతల సర్వే పూర్తయ్యిందని.. మూడో విడత ప్రారంభించబోతున్నామన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిన భూములపై దళిత రైతుల రుణాలు మాఫీ చేస్తూ, సర్వ హక్కులు కల్పించబోతున్నామని అన్నారు. లంక భూములు సాగు చేసుకుంటున్న రైతులకు మూడు కేటగిరీలుగా పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని జగన్ వెల్లడించారు. రాష్ట్రంలో భూ తగాదాలకు పరిష్కారం చూపిస్తూ, రికార్డులు అప్ డేట్ చేస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. ఏలూరు జిల్లా నూజివీడులో భూ యాజమాన్య హక్కుల పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 46,463.82 ఎకరాలను వ్యవసాయం కోసం కొత్తగా 42,307 మందికి డీకేటీ పట్టాలు పంపిణీ చేశారు. నిరుపేదలకు భూముల పంపిణీని ప్రారంభించడం సహా అసైన్డ్ భూములకు యావజమాన్య హక్కులు కల్పించడం, లంక భూములకు పట్టాలు సైతం అందజేశారు. చుక్కల భూములు, షరతుల గల పట్టా భూములు, సర్వీస్ ఈనాం భూములను 22 ఏ జావిబితా నుంచి తొలగించడం, భూ కొనుగోలు పథకం కింద ఇచ్చిన భూమువిలపై హక్కుల కల్పన, గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల పంపిణీని సీఎం చేపట్టారు. శ్మశాన వాటికలు లేని దళిత వాడల కోసం రాష్ట్రంలో 1,563 గ్రామాల్లో 951 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించారు. సామాజిక న్యాయాన్ని ఓ విధానంలా అమలు చేస్తున్నామని సీఎం జగన్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో భూతగాదాలు పరిష్కారమ య్యేలా వేల మంది సర్వేయర్లతో వేగంగా సర్వే చేయిస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. 'మొదటి దశలో 18 లక్షల ఎకరాల సర్వే పూర్తి చేశాం. రెండో దశలో 24.6 లక్షల ఎకరాల సర్వే పూర్తి చేశాం. మొత్తంగా 45 లక్షల ఎకరాల సరిహద్దు అంశాలు పరిష్కరించాం. 4 వేల గ్రామాల్లో రీసర్వే పూర్తైంది. ఆయా గ్రామాల్లో అక్కడి సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. గిరిజన రైతులకు పోడు భూములపై హక్కు కల్పించాం. లంక భూమి సాగు చేసుకుంటున్న రైతులకు హక్కు కల్పించాం. గ్రామ ఇనామ్ సర్వీస్ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించామని వివరించారు. టీడీపీ హయాంలో అన్ని వర్గాలను మోసం చేశారని సీఎం జగన్ ధ్వజమెత్తారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు అంతా దోపిడీయే జరిగందని మండిపడ్డారు. ఆయన ప్రజలకు మంచి చేసి ఎప్పుడూ సీఎం కాలేదని, తొలిసారి వెన్నుపోటుతో, రెండోసారి కార్గిల్ యుద్ధం పుణ్యాన, మూడోసారి రుణమాఫీతో అధికారంలోకి వచ్చారని గుర్తు చేశారు. సామాజిక వర్గాలపై చంద్రబాబు అభిప్రాయాన్ని ప్రజలంతా గుర్తుకు తెచ్చుకోవాలని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే ధైర్యం చంద్రబాబుకు లేదని ఎద్దేవా చేశారు. త్వరలో ఎన్నికలు రాబోతున్నాయని, ఈ సమయంలో తోడేళ్లంతా ఏకమవుతున్నాయని సీఎం జగన్ మండిపడ్డారు. దొంగల ముఠా అంతా ఏకమై, ప్రతి ఇంటికీ బెంజ్ కారు ఇస్తాం వంటి హామీలిస్తారని, వాటిని నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. 2014లో ఇచ్చిన హామీలు ఏవీ నెరవేరలేదని, చంద్రబాబుకు మేనిఫెస్టోపై కమిట్మెంట్ లేదని దుయ్య బట్టారు. అధికారంలోకి వచ్చాక 2 లక్షల 7 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, ఇళ్ల పట్టాల లబ్ధిదారుల్లో 80 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకే ఇచ్చామని జగన్ వివరించారు. అభివృద్ధి, సంక్షేమం చూసి ప్రజలు నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ప్రజా దీవెనలతో తాము ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని, ఎవరితోనూ పొత్తు ఉండదని స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్ ప్రజలను నమ్ముకుంది

## ఢిల్లీ నేతలను నమ్ముకున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీలు

డిసెంబరు 3న బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయం

కాంగ్రెస్ హయాంలో కరెంటు ఉంటే వార్త..


బీఆర్ఎస్ ప్రభుత్వంలో కరెంటు పోతే వార్త

మంచిర్యాల జిల్లాలో రోడ్‌షోలో కేటీఆర్



మంచిర్యాల,నవంబర్ 17 (సమ సమాజం): డిసెంబరు 3న బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని మంత్రి కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు ఉంటే వార్త.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కరెంటు పోతే వార్తని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో జరిగిన బీఆర్ఎస్ రోడ్‌షోలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు ఉంటే వార్త.. అదే బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆ కరెంటు పోతే వార్త అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ అన్నారు. గతంలో విద్యుత్ కావాలని అడిగినం.. అర్ధరాత్రి జాగారం చేసిన దుస్థితిని ఎదుర్కొన్నామని గుర్తు చేశారు. మంచిర్యాల జిల్లాలో నిర్వహించిన బీఆర్ఎస్ రోడ్‌షో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీలపై విమర్శలు చేశారు. దరిద్ర్య నేస్తం.. కాంగ్రెస్ హస్తం అంటూ మంత్రి కేటీఆర్ ఆ పార్టీపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, బీజేపీలు మాట్లాడితే ఢిల్లీ, టికెట్ కావాలంటే ఢిల్లీ వెళ్లాలన్నారు. అలాంటప్పుడు ఢిల్లీ పార్టీలు తెలంగాణలో ఎందుకని ఓటర్లను ప్రశ్నించారు. ఒకసారి మీరు ఆలోచించండి.. లేకపోతే మీరు వేసే ఓటు ఢిల్లీకి వెళుతుంది.. మళ్లీ అరిగోస తప్పదంటూ హితవు పలికారు. ఎన్నికలు అనగానే అన్ని పార్టీలు వస్తాయి.. ఆగమాగం కాకుండా ఆలోచించి ఓటేయాలని ఓటర్లకు మంత్రి కేటీఆర్ సూచించారు. సిగ్గు లేకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు అడగానికి వస్తున్నారన్నారు. గతంలో ఖానాపూర్ నియోజకవర్గం ఎలా ఉండేదో.. ఇప్పుడు ఎలా ఉందో ఒకసారి ఆలోచించుకోండని అన్నారు. రాష్ట్రంలో 24 గంటలు కరెంటు ఇస్తుంటే.. రేవంత్ రెడ్డికి కరెంటు కనిపించడం లేదా ఒకసారి ఆ తీగను పట్టుకుంటే దరిద్ర్యం వదిలిపోతుందని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. నక్సలైట్లు అని పోలీసులు కొట్టిన రోజులను ఓటేసే ముందు గుర్తు తెచ్చుకోవాలని.. గురువారం చిదంబరం వచ్చి తామే చంపినం సారీ అంటే తప్పు ఒప్పు అవుతుందా అంటూ కేటీఆర్ ఆవేదన చెందారు. తెలంగాణను పాతాళానికి తొక్కిందే కాంగ్రెస్ పార్టీ అని.. అలాంటి పార్టీకి ఓటేయొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ఇప్పుడు ఒక్క ఛాన్స్ అడుగుతోందని.. కానీ వారికి 11 అవకాశాలు ఇచ్చామని గుర్తు చేశారు. డిసెంబరు 3న బీఆర్ఎస్‌దే విజయం : బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఢిల్లీ నేతలను నమ్ముకుంటే.. బీఆర్ఎస్ ప్రజలను నమ్ముకుందని మంత్రి కేటీఆర్ వివరించారు. సన్నాసి పార్టీల మాటలకు మోసపోకండి.. ఈ ఎన్నికల్లో గెలిస్తే ఖానాపూర్‌ను దత్తత తీసుకుంటానని మాట ఇచ్చారు. కడెం రిజర్వాయర్ సామర్థ్యాన్ని పెంచామన్నారు. బోగస్ ముచ్చట్లు.. బోగస్ సర్వేలు.. మళ్లీ బీఆర్ఎస్‌నే ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ, రమేశ్ రాథోడ్ చెప్పినట్లు జన్‌ధన్ పైసలు వస్తే బీజేపీ ఓటేయాలని.. రాకపోతే బీఆర్ఎస్‌కే ఓటేసి గెలిపించాలని కోరారు. తన తల నరికినా ఫర్వాలేదని.. కానీ ఢిల్లీ పెద్దల ముందు మాత్రం తలలు వంచమని స్పష్టం చేశారు.

# విమానంలో గుర్రం హల్ చల్



న్యూ యార్క్, నవంబర్ 17 (సమ సమాజం): జంతువులను తరలించే ఓ విమానం గాలిలో ఉండగా విచి త్ర ఘటన చోటుచేసుకుంది. బోనులో బంధించిన ఓ గుర్రం సడెన్ గా బయటకు వచ్చి విమానంలో హల్ చల్ చేసింది. చార్టర్ ఎయిర్‌లైన్ ఎయిర్ అట్లాంటా ఐస్‌లాండిక్ కు చెందిన కార్గో ఫ్లైట్ లో గత గురువారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. న్యూయార్క్‌లోని జాన్ ఎఫ్. కె న్నెడీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుంచి బెల్జియంకు బోయింగ్ 747 విమానం బయలుదేరింది. ఇందులో క్రేట్( బోను లాంటి నిర్మాణం) ఏర్పాటు చేసి గుర్రాన్ని ట్రాన్స్ పోర్ట్ చేస్తున్నారు. విమానం టేకాఫ్ అయిన 30 నిమిషాల్లో దాదాపు 31 వేల అడుగుల ఎత్తుకు చేరుకుని ప్రయాణిస్తోంది. అంత లో విమానంలోని బోను నుంచి హఠాత్తుగా గుర్రం బయటకు వచ్చేసింది. విమానంలో తిరగటం ప్రారంభించింది. దాంతో సిబ్బంది భయపడిపోయారు. వెంటనే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ)కు సమాచారం అందించారు. విమానాన్ని మళ్లీ న్యూయార్క్‌లోనే ల్యాండ్ చేయాలని నిర్ణయించారు. ఫ్లైట్ బరువును తగ్గించేందుకు 20 టన్నుల ఇంధనాన్ని అరేబియా సముద్రంలో డంప్ చేశారు. గుర్రా న్ని సిబ్బంది కంట్రోల్ చేయగా.. విమానాన్ని పైలెట్ న్యూయార్క్‌లో సేఫ్ గా ఎమర్జెన్సీ ల్యాండ్

# ఎపిలో లా కోర్సుల్లో ప్రవేశాలు ప్రారంభం




అమరావతి, నవంబర్ 17 (సమ సమాజం): ఆంధ్రప్రదేశ్‌లోని న్యాయ కళాశాల్లో మూడేళ్లు, ఐదేళ్ల లా కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన కౌన్సెలింగ్ పక్రియ నవంబరు 17 ప్రారంభమైంది. ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు నవంబరు 20 వరకు సర్టిఫికేట్ వెరిఫికేషన్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ పూర్తయినవారికి నవంబరు 18 నుంచి 22 వరకు ధ్రువపత్రాల పరిశీలన చేపట్టనున్నారు. ఇక ప్రత్యేక కేటగిరి ధ్రువపత్రాల పరిశీలన 21 సర్టిఫికేట్ల పరిశీలన చేపట్టనున్నారు. సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తయిన అభ్యర్థులు నవంబరు 23 నుంచి 25 వరకు వెబ్‌ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించారు. నవంబరు 26న ఆప్షన్లు మార్చుకునే వెసులుబాటు కల్పించారు. ఆప్షన్లు ఫ్రీజ్ చేసుకున్న అభ్యర్థులకు నవంబరు 28న సీట్లను కేటాయించనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు నవంబరు 29 నుంచి 30లోపు సంబంధిత కళాశాలల్లో రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.

**Edited, Printed, Published & owned by *GOSUKONDA PRUDHVIRAJU*,** Published From, Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, TELANGANA,
**Printed at *Panidhar PUBLICATIONS.*** Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, ***Editor: GOSUKONDA PRUDHVIRAJU***,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in